# సంక్షేమ పథకాలే మా బలం

ముథోల్, అక్టోబర్ 19 : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే తమ బలమని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రువ్వి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రైతు బీమా, రైతురుణ మాఫీ, కేసీఆర్ కిట్‌తో పాటు అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు. మళ్లీ ఓసారి ఆదరించి గెలిపించాలని కోరారు. ఇప్పటికే తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను పలువురు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, నాయకులు రవీందర్ రెడ్డి, పోశెట్టి, గౌతం, మురళి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


నాయకులను సన్మానిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

## అడవి పందుల దాడి : వరి పంట ధ్వంసం

ఖానాపూర్, అక్టోబర్ 19 : ఖానాపూర్-తర్లపాడు శివారులో అడవి పందులు వరి పంట ను తీవ్రంగా ధ్వంసం చేస్తున్నాయని గురువారం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి రాగానే పందులు తీవ్రంగా నష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు వన్యప్రాణులు పంట పొలాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


అడవి పందులు ధ్వంసం చేసిన వరిపంట

## డ్రోన్ పిచికారీపై రైతులకు అవగాహన


డ్రోన్ పరికరంతో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 19 : దిలావర్‌పూర్‌లో గురువారం డ్రోన్ పిచికారీపై హైదరాబాద్ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీధర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎకరం పంటలో ఎరువులు, పురు గుల మందులను ఆరు నిమిషాల్లో పిచికారీ చేయవచ్చన్నారు. ఏవో అసం రవి, రత్నా కర్, సాయికృప, రాకేశ్, రహీం, భద్రయ్య, లింగన్న, సంతోష్ పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాతకు బోనాలు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్19ః ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాలలో గురువారం దుర్గామాతకు బోనాలు సమర్పించారు. మండలంలోని రాజురా గ్రామంలో దుర్గామాతకు మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. (కే) బావపూర్‌లోని దుర్గామాత ఆలయంలో గ్రామస్తులు బోనాలను సమర్పించారు. ఎంపీటీసీ రాజు, సర్పంచ్ చిన్నం లావణ్య, చిన్నం రవి, పులివేని సత్యనారాయణ, లింగన్న, చిలివేరి మల్లేశ్, బొంత భూమన్న, పెద్ది రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఖానాపూర్‌రూరల్ : రాజురాలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, అక్టోబర్ 19 : మున్యాల, కొత్తగూడెం కాలనీ, రేవోజిపేటలో దుర్గామాత నవరాత్రోత్సవాలు సాగుతున్నాయి.గురువారం మున్యాల గ్రామంలో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా జడ్పీటీసీ సంతపూరి శారద మహిళలతో కలిసి బోనాన్ని ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.


దస్తురాబాద్ : మున్యాలలో మహిళలతో కలిసి బోనాన్ని ఎత్తుకున్న జడ్పీటీసీ సంతపూరి శారద

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్, అక్టోబర్ 19 : దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఖానాపూర్‌లో శ్రీవారి పల్లకీ సేవ నిర్వహించారు. గురువారం రాత్రి అంబేద్కర్‌నగర్ కాలనీలో ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు విగ్రహామూర్తులకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. పలికారు. ఈ పల్లకీ సేవ ప్రతి రోజూ ఒక్కో వార్డులో ఊరేగిస్తున్నారు. వేంకటేశ్వర స్వామి ఆలయ స్థానాచార్యులు నరసింహమూర్తి, సహాయకుడు నిమ్మగడ్డ నాగరాజు శర్మ, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న, నిమ్మల రమేశ్ భక్తులు శంకర్, గంగాధర్, ప్రణీత్, మహిళలు పాల్గొన్నారు.

## వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

దస్తురాబాద్, అక్టోబర్ 19 : వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పీహెచ్‌సీ హెచ్‌ఈవో వేణు గోపాల్ సూచించారు. మండలంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వైద్య శిభిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మందికి పరీక్షలను నిర్వహించి, పలు రకాలు వ్యాధులపై గుర్తించి మందులను పంపిణీ చేసినట్లు హెచ్‌ఈవో తెలిపారు. హెచ్‌వీ లలిత, ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న హెచ్‌ఈవో వేణు గోపాల్

# గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలి

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 19 : గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టాలని గ్రామ కోఆప్షన్ సభ్యుడు ఎనుగుల రాజేశ్వర్ తెలిపారు. ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో వీధి వీధిన ప్రచారం చేశారు. ఆయా కాలనీల్లో పలువురు పార్టీలో చేరారు. రాజురా చందునాయక్ తండాలో నిమ్మాజీ నాయక్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాత ఎల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## న్యాయవాదికి సన్మానం

ఖానాపూర్, అక్టోబర్ 19 : ఖానాపూర్ పట్టణానికి చెందిన సలీంఖాన్‌ను ఇటీవల హైకోర్టులో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకోవడంతో పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు గురువారం శాలువాతో సన్మానించారు. న్యాయవాద వృత్తిలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నాయకులు అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఖలీల్, కౌన్సిలర్లు రాజురా సత్యం, తొంటి శ్రీనివాస్, కిశోర్ నాయక్ నాయకులు శంకర్, సురేశ్, షబ్బీర్‌పాషా పాల్గొన్నారు.


సలీంను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

## క్రీడలతో మానకోల్లాసం కలుగుతుంది

పెంబి, అక్టోబర్ 19 : క్రీడలతో మానకోల్లాసం కలుగుతుందని ఎస్ఐ రజినీకాంత్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న నాల్గో రోజు పెంబి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రజినీకాంత్